# డిమాండ్ పెంచుకున్న పనిమనిషి వెలగబెడుతున్న రేపటి దర్జా!

# నో వేకెన్సీ

## చక్కిలం విజయలక్ష్మి కథ

ఇంకా తెర తీసి వుండదు. నాటిక సమర్పకుల్లో ఒకరు తెర లోపలినుండిగానీ, తెర ఇవతలినుండి ప్రేక్షకులతో ముఖాముఖిగానీ ఇలా తెలియజేయాలి.

"ఈ రోజుల్లో ఇంటా బయటా అన్నీ తానే అయి చూసుకోవలసిన మహిళకు సమయాన్ని ఆదాచేయడం కోసం ఇంట్లో చిన్న చిన్న పనులకు పనిమనిషిని ఏర్పాటుచేసుకోవడం తప్పనిసరి అవసరమై కూర్చుంది. ఈ అవసరాన్ని, బలహీనతను కనిపెట్టిన పనివాళ్లు, ఆ ఆసరాతో గడుసుమీరిపోయారు. ఈనాడు పనివాళ్లతో ఎంత తలనొప్పిగా వుంటోందో, వాళ్ల డిమాండ్స్‌ను ఫుల్‌ఫిల్ చేయడం ఎంత కష్టసాధ్యంగా వుంటోందో సగటు మహిళకు తెలీనిదేమీ కాదు. ఈ సమస్యను, పనివాళ్ల గడుసుతనాన్ని దృష్టిలో వుంచుకుని ప్రేక్షకుల ఆనందంకోసం సరదాగా, స్వల్ప హాస్యాన్ని మిళితం చేసి మీకందజేస్తున్న చిన్ని ప్రదర్శన. చూసి ఆనందించండి.

★ ★ ★

ఒక పనిమనిషి తను ఒక ఇంట్లో పనికి చేరాలనుకుని తనకు నచ్చిన యజమానురాలిని సెలెక్ట్ చేసుకునేందుకు ఇంటర్వ్యూ నిర్వహిస్తుంది. తనకు సహాయకురాలిగా కొస్త చదువుకున్న ఓ పొరుగమ్మాయిని టెంపరరీగా సెక్రటరీగా అపాయింట్ చేసుకుంటుంది.

సెట్టింగ్ ఒక గుడిసె లేదా చిన్న పూరింటి లోపలి భాగం. గోడకు మేకుకు తగిలించి ఉన్న ఓ ట్రాన్సిస్టర్. దండెంమీద మూడు



నాలుగు పాతబడిన నైలెక్స్ చీరలు, పెట్టీకోట్లు, బ్లౌజులు వేళ్లాడ్తుంటాయి. ఓ నాలుగు అంట్లగిన్నెలు, చేట, నులకమంచంలాంటి సరంజామా.

పనిమనిషి ఓ మాదిరి మంచి చీరే కట్టుకుని వుంటుంది. హైహీల్స్ చెప్పులు, ముఖానికి కొంచెం తెల్లగా అనిపించే పౌడర్.

తెర తీసేసరికి పనిమనిషి ఓ

చెక్క పెట్టె మీద కూర్చుని వుంటుంది. కొంచెం దూరంలో ఆమె సెక్రటరీ ముక్కాలి పీట లేదా బోర్లించిన పాత బకెట్‌మీద కూర్చుని వుంటుంది. పనిమనిషి తన చేతికున్న పాతవాచీ సెక్రటరీకేసి చూయించి "గిప్పుడు టైమెంతేటి?" అంటుంది.

సెక్రటరీ : సరిగ్గా పది

పనిమనిషి : ఒక్కే. ఇంటరూ మొదలేద్దామా?

సెక్రటరీ : ఇంటరూ కాదు. ఇంటర్వ్యూ.

పనిమనిషి : ఒక్కే ఒక్కే.

సెక్రటరీ : అదికూడా ఒక్కే కాదు. ఓకే.

పనిమనిషి : ఇగ్గో సెగట్రీ, నీకు పీసిచ్చి...

సెక్రటరీ : ఫీజ్... ఫీజ్...

పనిమనిషి : గదే. గదిచ్చి ఈడ అపాంట్ జేసుకుంది నన్ని సరిజైనీగ్గాదు. ఆ ఒచ్చే కంటిడేట్ల...

సెక్రటరీ : క్యాండిడేట్లు (మళ్లీ సరిజేస్తుంది సెక్రటరీ)

పనిమనిషి : అగ్గ మల్లగదే. కంటిడేట్ల తాలూకా ఇవ్రాలు రాస్కుందుకి.

సెక్రటరీ : ఒక్కే ఒక్కే (ఖర్మరా బాబూ అన్న ఫీలింగ్ ఆమె ముఖంలో)

పనిమనిషి : ఆ గట్లరా దోవకి. ఆ (అంటూ వాచ్ చూసుకుని) బిగినింగు బెడ్దమా సెగట్రీ?

సెక్రటరీ : కానివ్వు మరి. పది దాటుతోంది.

పనిమనిషి : (పక్కనున్న ముక్కద్దంలో జుట్టూ, బొట్టు సవరించుకుని, గొంతు సర్దుకుని) ఒరే ఎంకటేసూ, పస్టు కంటిడేట్ని లోన్కి దోలు. (బయటికి చూస్తూ గట్టిగా కేకెపెడ్తుంది)

(ఒక నడివయసు స్త్రీ లోపలికి వచ్చి పనిమనిషి చేతికి రెండు యాపిల్ పండ్లిచ్చి, చేతులు కట్టుకుని నిలబడ్తుంది "నమస్కారం అమ్మా" అంటూ)

పనిమనిషి : (ఎగాదిగా చూసి) తవరి పేరు?

నాంచారమ్మ : నాంచారమ్మ.

పనిమనిషి : పేరంత బాగోనేదు. నాంశారమ్మగోరూ అని పిలుత్తావుంటే ఏందో మోటుగా, నా టైలేదో...

సెక్రటరీ : స్టైల్.. స్టైల్ (మళ్లీ కరెక్ట్ చేస్తుంది సెక్రటరీ)

పనిమనిషి గదేమరి. గది తగ్గిపోయినట్లుంటుంది. (సెక్రటరీ వైపు తిరిగి ) సెగట్రీ, ఈయమ్మ పేరుకాడ ఇంటూ పెట్టేసే.

నాంచారమ్మ : (కొంచెం ఆదుర్దాగా) పేరులో ఏముందమ్మా. మీరు కావాలంటే నా పేరుమార్చి మీకిష్టమైన పేరుతోనే పిలవొచ్చు.

పనిమనిషి : (నిర్లక్ష్యంగా) సరే. సెగట్రీ, ఈయమ్మ పేరుకాడ ఈ పాయింటు...

సెక్రటరీ : పాయింట్

పనిమనిషి : నేనందీ గదేలే. పాయింట్... రాస్కో (అని, నాంచారమ్మవైపు తిరిగి) సల్లారి ఎంతిస్తరూ?

సెక్రటరీ : సల్లారికాదు. శాలరీ.

పనిమనిషి : ఔ. గదెంతిస్తరూ

నాంచారమ్మ చిత్తం. వందరూపాయలండీ.

పనిమనిషి : నాబంలేదు. గది వూ

టేటస్సుకు సరిపోదు.

నాంచారమ్మ : మీ స్టేటస్‌కు తగదని నాకూ తెలుసవమ్మా. కానీ మేము మధ్యతరగతి కుటుంబీకులం. మా స్టేటస్‌కు ఇంతకంటే ఎక్కువిచ్చుకోలేం (చేతులు నలుపుకుంటూ)

పనిమనిషి : సడేలే. సెగట్రీ, సల్లారి కాడ ఇంటూ పెట్టేసేయ్.

నాంచారమ్మ : అమ్మా అమ్మా అలా అనకండమ్మా. మా ఇంట్లో పరిస్థితులేమీ బాగాలేవు. పిల్లలు స్కూళ్లకు, కాలేజీలకు వెళ్లిపోతారు. అస్తమానూ వచ్చేపోయే చుట్టాలు. నాకేమో అనారోగ్యం. కావాలంటే ఘరో యాభై.

పనిమనిషి : శత్. ఇదేమన్నా మారుకట్ల బెండకాయ్‌లు బ్యారమనుకుండారా? సరెంటు మేడు ఇసియం.

సెక్రటరీ : సర్వెంట్ మెయిడ్.

పనిమనిషి : మరిగదే. సరెంటు మేడం ఇశ్యం. అమెరికోల పెసిడెంటోడికంటె పవరుపుల్లు పోట్టు.

సెక్రటరీ : పోట్టుకాదు. పోస్టు పోస్టు.

నాంచారమ్మ : అందుకేగదమ్మా ఎప్పుడు బయటకురానిదాన్ని కూడా నేనే స్వయంగా వచ్చాను.

పనిమనిషి : ఒక్కే. ఇసయానికొద్దాం. ఇంతకీ తవరింట్లో ఎంతమంది మడుసులుంటరేటి?

నాంచారమ్మ : మేమిద్దరం. నలుగురు పిల్లలు. మా అత్తగారు, మరిది, వచ్చేపోయే...


పనిమనిషి : టాపు టాపు

నాంచారమ్మ : ఏంటమ్మా?

సెక్రటరీ : స్టాప్ అని లెండి.

నాంచారమ్మ : ఎందుకమ్మా?

పనిమనిషి : ఎందుకేటి? తవరికంటే పనీపాటా లేక, డిసిపిలింగూ, ప్యామిలీ పిల్లేనింగూ సూసుకోక అరడజనుమందిని



అలాగ్గ కనిపారేసిం(డుగానీ, పనీ, పిలానింగూ, రెష్టింగూ, సిప్పిటింగ్....

సె(క్రటరీ : షిఫ్టింగ్ లేవమ్మా (నాంచారమ్మకేసి)

పనిమనిషి : ఇయ్యన్నీ వున్న మాకెట్టా కుదురుద్దీ తవరిలాంటి డిసిపిలింగులేని ఇండ్లల్ల పన్జెయ్యనింక? మా పిల్లానింగంతా అప్పుసట్టు గాదూ?

సె(క్రటరీ : అప్‌సెట్ అని అర్థం చేసుకోండి.

నాంచారమ్మ : అమ్మా, అమ్మ దయచేసి దయ వుంచండమ్మా. పిల్లలుగలదాన్ని నాకు మీ దగ్గర యజమానురాలిగా ఉద్యోగం ఇవ్వకపోతే నా జీవితమే తలకిందులైపోతుంది. కాపురం కొల్లేరైపోతుంది.

పనిమనిషి : నాబం నేదండీ. నా క్యారీయరంతా...

సె(క్రటరీ : కెరీర్

పనిమనిషి : మీరే నా క్యారేజంతా నా డిసిప్లింగుమీదే నడుస్తా వుండది.

నాంచారమ్మ : (దీనంగా) అమ్మా.

పనిమనిషి : నాబం నేదు. శారీ

సె(క్రటరీ : సారీ అట

(నాంచారమ్మ దిగులుగా బయటకెళ్లిపోతుంది)

పనిమనిషి : ఎంకటేసూ... నట్టె

సె(క్రటరీ : నెక్స్ట్

(ఒక అధునాతన యువతి లోపలకొస్తుంది.

రేష్మ : హల్లో గుడ్‌మార్నింగ్.

పనిమనిషి : (ఎగాదిగా చూస్తూ) గుడ్డుమారింగ్.

రేష్మ : మీరేనా సర్వెంట్ మెయిడ్? గ్లాడ్ టూ మీట్ యూ. (అంటూ చేతిలోని బొకే పనిమనిషి చేతికిస్తుంది)

పనిమనిషి : నేనే. కానీ ఇంటరూ సేయాలిసింది తవరా, నేనా?

రేష్మ : (గాభరాగా) ఓ సారీ మేడం. మీరే. మిమ్మల్ని కలుసుకున్న సంతోషంలో ఏదో మాట్లాడేశాను. సారీ ఫర్‌ది ఇన్‌కన్వీనియన్స్.

పనిమనిషి : గట్లన్నవ్ బాగుంది. టేంకూ టేంకూ.

సె(క్రటరీ : థేంక్యూ కాదు. ఇట్సాల్‌రైట్.

పనిమనిషి : మా సెగట్రీ సెప్పిందిగదా. అదే. (ఓ క్షణం ఆగి) ఊ... తవరి పేరు?

రేష్మ : రేష్మ

పనిమనిషి : సెగట్రీ, పేరు బూటిపుల్లు. పేరుకాడ రైటుగొట్టు.

రేష్మ : (సంతోషంగా) థేంక్యూ మేడం.

పనిమనిషి : టేంకూ. టేంకూ. మల్ల జీతమెంత?

రేష్మ : టూ హండ్రెడ్.

పనిమనిషి : సెగట్రీ,

సె(క్రటరీ : రెండు వందలట

పనిమనిషి : (సాలోచనగా) రెండొందలు. ఊ సగం ఒక్కే. ఇంట్ల ఎంతమందుంటారు?

రేష్మ : ఇద్దరమే.

పనిమనిషి : (ప్రసన్నంగా) ముక్కాలు ఒక్కే.

రేష్మ : (సంతోషంగా) మీరు హండ్రెడ్ పర్సెంట్ ఒకే చేస్తారు మేడం. ఎందుకంటే నెలలో పదిరోజులు మేము ఊళ్లో వుండం.

మేము (కొంచెం సిగ్గుపడ్తూ) న్యూలీ మేరీడ్. మావారికి నెలలో పదిరోజులు క్యాంపులు. నన్ను వదిలి వుండలేక వెంట తీసుకెళ్తారు.

పనిమనిషి : (పెదిమ విరుస్తూ) నాబం లేదు.

రేష్మ : అదేంటి మేడం అలా అంటారు! నేను ఊళ్లో లేని రోజుల్లో కూడా మీకు జీతం కట్ చేయను. మీకు నెలలో పదిరోజులు పని వుండదు. జీతమూ వస్తుంది.

పనిమనిషి : అయినా నాబంలేదు.

రేష్మ : నాకేమీ అర్థంకావడంలేదు. ఇందులో మీకు నష్టం ఏముంది?

పనిమనిషి : నట్టమెందుకు లేదు? బిగ్గ లాజు.

రేష్మ : (రేష్మకర్థంకాలేదు) పార్డన్.

సెక్రటరీ : బిగ్ లాస్ అంటున్నారు. (రేష్మకు చెప్తుంది)

పనిమనిషి : బెరీ బిగ్ లాజు. తవరూల్లో లేనప్పుడు జీతమిచ్చినా టిపన్లు, టిప్పులు ఎవరిస్తరు? ఆ టైంలో నేను టీఈల నూసు యాడ ఇనాల? సిన్మాలేడ జూడాల? బేపుల పాట లేడ ఇనాల?

రేష్మ : (రిలీఫ్‌గా నిట్టూరుస్తూ) ఇంతేకదా? డోంట్ వరీ మేడం. మా పక్కింట్లో మీకు ఆ ఎరేంజ్‌మెంట్ చేస్తాను. ఆవిడ నా ఫ్రెండే.

పనిమనిషి : ఏరే ఇంట్ల పన్జేస్తే తవరు సల్లారి ఇస్తరా? ఇయ్యరుగద? గిదీ ఇంతే. మీ ఇంట్ల పన్జేసి పక్కింట్ల టీఈ నేన్జూడను. నాకూ కూసింత డిసిప్లింగూ, మీనరిసింగూ...

సెక్రటరీ : మేనర్స్ అని భావం

పనిమనిషి : నేనేమున్న సీల్మల ఈరోయిన్నా డబ్బులు మీనింగులు మాట్లాడ్డానికి? ఇగో సెగట్రీ. సింగులు తండ్రికి పుట్టినదాన్ని. యాడైనా సింగులు మాటే (రేష్మవైపు తిరిగి) సెప్పినానా? నాకు డిసిప్లింగూ, మానరిసింగూ వుండాయి.

## నరకం

''మిమ్మల్ని నేను పెళ్లాడకపోతే ఏమయ్యేదో తెల్సా? అడిగింది భార్య.

''నరకమంటే ఏమిటో తెలిసేదికాదు!'' అన్నాడుభర్త.

- సిరిసిల్లా రశీద్ శిక్షక్ (దోస్త్పల్)



సెప్పొగద. మాది రాయలోరి పామిలీ.

రేష్మ : (ఆశ్చర్యంలో తల మున్కలవుతూ) రాయలవారి ఫ్యామిలీనా?

సెక్రటరీ : రాయల్ ఫ్యామిలీ

పనిమనిషి : ఆ మరి. సీల్మల సిలుకు సిమిత మా పెద్దక్క.

రేష్మ : పోనీ నేను మా వారితో క్యాంపులకెళ్లడం మానుకుంటాను. ఓకే. మేడం?

పనిమనిషి : న్నో...

రేష్మ : (బెదిరిపోయిన ఎక్స్‌ప్రెషన్‌తో) ఎందుకు మేడం?

పనిమనిషి : తమరూళ్లోనే వున్నా అయ్యగోరు వూళ్ల లేకపోతే తవరు బద్దకంతో టిపన్లు జెయ్యరు. వన్నంలోకి కర్రులు, కురుమలు ఒండరు. నవల్లు బెట్టుకు బెడ్డుమీద తొంగుంటరు. నాకేమో పొద్దున్నే ఆటు ఆటు ఇడ్లెన్లు గావాల. సందెకాడ ఈటు ఈటు పకోడ్లు గావాల. రొండుపూట్ల నెస్సుకాపి బడాల.

రేష్మ : మీరలా వరీ అవాల్సిన పనిలేదు. మావారు లేకపోయినా నేను మీకోసమైనా అవన్నీ చేస్తుంటాను. ప్రామిస్.

పనిమనిషి మీ పారమిస్సులు, సారసేపలు నేను పన్ల జేరేవరకే.

రేష్మ : లేదు మేడం. నిజంగానే. ఒకవేళ నేను చేయలేకపోయినా హోటల్‌నుంచైనా తెప్పిస్తాను. కావాలంటే అగ్రిమెంట్ రాసిస్తాను.

పనిమనిషి : శారీ రేశమ్మగోరూ. నాకు ఓటల్ తిండ్లు పడవ్. ఎల్తు ప్రాబులం. తవరెల్లొచ్చు (అని గుమ్మంకేసి చూస్తూ) అరె ఎంకటేసూ, నెట్టు కంటిడేట్ని సెండింగూ

రేష్మ : మేడం మేడం...

పనిమనిషి : శారీ. ఐ నాటు

రేష్మ : మే (మేడం అనబోతోంది రేష్మ)

సెక్రటరీ : అమ్మా మీరెళ్లొచ్చు. మా మేడం చాలా స్ట్రిక్ట్. (రేష్మకూడా దిగులుగా వెళ్లిపోతుంది. తర్వాత ఓ ఆవిడ నడమంత్రపు సిరి అబ్బిన వేషభాషలలో ప్రవేశిస్తుంది. ఆమె చేతుల్లో రెండు కవర్లుంటాయి)

రంగమ్మ : నీవేనా పనిమనిషి?

పనిమనిషి : ఏందమ్మోవ్! వురేద ఇచ్చిపుచ్చుకోండ్రి. సరెంటుమేడంని పట్కోని పనిమడ్సి గినిమడ్సి అంటరేంది? సరెంటు మేడాలతో గల్సి ఎప్పుడు పన్జేయలేదా ఏంది?

రంగమ్మ ; (కొంచెం తడబడ్తూ) అట్లాగే అట్లాగే. మీరేనా... (సర్వెంట్ మెయిడ్ అనేందుకూడా భయపడ్తూ)

పనిమనిషి : ఆ మరే. తవరిపేరు?

రంగమ్మ : రంగమ్మ (అని నాలుక్కర్చుకుని) కాదు కాదు. రజని.

పనిమనిషి : (లేచి రంగమ్మచుట్టూ తిరిగిచూస్తూ) ఓహోహో! తవరి ఏసబేసలు చూసి గప్పుడే అనుకున్నా ఈ గీరంతా మద్దెలొచ్చిందేనని. పేరుగూడా గంతేగదండీ రంగమ్మగోరూ?

రంగమ్మ : 'రజని' అని చెప్పానా?

పనిమనిషి : నాకు రొంగమ్మగోరే బాగుంది. నేను గట్టనే పిలుస్త.

రంగమ్మ : (లోపల్లోపల వుడుక్కుంటూ) సరే. మీ ఇష్టం. అలాగే

పిలవండి. నాకైనా ఆ పేరే ఇష్టం... మా వారే... (పైకి పెదాలమీద నవ్వు పులుముకుని)

పనిమనిషి: సర్లెండి జీతమెంతిస్తరు?

రంగమ్మ: యాభై

పనిమనిషి : పేరుమార్చుకుంటే మాత్రం పాకబుద్దులేడబోతయ్! ఇగ్గో రాంగమ్మగోర్యా. తెల్లోరికాలంల మా తాతమ్మగూడా యాభైకి సెయ్‌లా. టీ గలాసులు కడ్గితే టిప్పిస్తరు నాకు యాభై.

రంగమ్మ: పోనీ అరవై జేసుకోండి.

పనిమనిషి : రెండొందలిచ్చినా 'ఔ' అనను. ఆలోసిత్తను.

రంగమ్మ (ఇటు తిరిగి తనలో తాను మెల్లగా) కొత్త బంగ్లాలో పనిమనిషి లేకపోతే నామోషీగా వుంటుంది. (మళ్లీ పనిమనిషివైపు తిరిగి గట్టిగా) అలాగే. రెండొందలిస్తాను. ఆలోచించకండి. ఔననండి. అన్నట్లు రాగానే ఇవ్వడం మరిచాను. ఇదిగో ఉత్తరం. ఇదిగో దక్షిణం. మీరు మా సర్వెంట్ మెయిడ్‌గా వుండే అదృష్టాన్ని మాకు కల్గించండి.

పనిమనిషి : ఓహో! ఇట్టా ఉత్తరం, దచ్చినం ఇచ్చేనా అయ్యగోరు పైకొచ్చింది! సరే. ఎమ్మెల్లునుంచేనా ఉత్తురం? అదే రికమిన్సన్?

సెక్రటరీ : ఎమ్మెల్యే రికమండేషన్‌గా పరిజేసుకోండి (రంగమ్మకేసి చూసి అంటుంది).

రంగమ్మ : (పనిమనిషితో) ఔను. కావాలంటే సి.ఎం.నుండి,. పి.ఎం.నుండి కూడా తెస్తాను.


పనిమనిషి: గవేమీ ఒద్దుగానీ... సెగ్రటీ, పేరుకాడ, సల్లారికాడ రైటుబెట్టు.

రంగమ్మ: థేంక్సండీ మెయిడ్‌గారూ.

పనిమనిషి : సరేగానీ రంగమ్మగోరూ, ఇంట్ల ఎంతమందుంటరేటి?

రంగమ్మ : నలుగురమే. మేమిద్దరం,

## జంతువుల మేలు



చైనాలో 1975వ సంవత్సరంలో హైచెంగ్ అనే పట్టణపు ప్రజల్ని మరో రెండు గంటల్లో ఆ పట్టణంలో భూకంపం సంభవిస్తుందనగా యుద్ధ ప్రాతిపదికమీద అక్కడి జనాభాను వేరొక సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగింది. సంభవించబోయే ఈ భూకంపాన్ని ఈ నగర ప్రజలు.... తమ జంతువులు వింతగా ప్రవర్తించడం, అసహనంగా అరిచి భయంకరంగా గగ్గోలు చేయడం, వీటి ఈ అసహజ ప్రవర్తన కారణంగా ఘోర ప్రమాదంనుండి ప్రజలు రక్షింపబడడం మరెక్కడా జరుగలేదు.

- ఎం. రజనీ శకుంతల (సికిందరాబాద్)

మాకిద్దరు. వచ్చేయపోయేవాళ్లెవ్వరూ...

పనిమనిషి : ఉండరు. నాకు తెలుసుగదా... నడమంత్రపు సిరి గాల్లెవల్లా పిల్లికి బిచ్చం బెట్టు.

రంగమ్మ : (కొంచెం రుసరుసలాడ్తుంది)

పనిమనిషి : కానీ నాకు మట్టుకు బెట్టాల్సిందే. బిచ్చంగాదు. డిన్నురు, సప్పురు, లంచు, బేకుపాటు.

రంగమ్మ : (ఏడ్వలేక నవ్వుతూ) అలాగే.

పనిమనిషి : ఇంతకూ రొంగమ్మగోరూ, తవరికి ఎగస్పిరెన్సుందా?

రంగమ్మ : అంటే?

సెక్రటరీ : ఎక్స్‌పీరియన్స్.

రంగమ్మ : ఎందులోనండీ?

పనిమనిషి : సరెంట్ మేడాలతో

రంగమ్మ : లేదండీ.

పనిమనిషి : అయితే నేనొల్ల. ఎగస్పిరెనుసు లేపోతే మేడన్లను ఎట్టా సూసుకోవాలో తెల్వదు. ఏం బెట్టాలో తెల్వదు. ఎంత మరేద ఇచ్చుకోవాలో తెల్వదు.

రంగమ్మ : (కంగారుగా) లేదు మేడం. ఏదో తొందరలో అన్నాను. అత్తింట్లో లేదుగానీ పుట్టింట్లో అలవాటే. సర్వెంట్ల మధ్య పుట్టి సర్వెంట్ల మధ్య పెరిగినదాన్ని. వాళ్లను పువ్వుల్లో పెట్టి చూసుకోవడం మా అమ్మ ఉగ్గుపాలతో నేర్పింది. వాళ్లకోసం పువ్వులతోట కూడా పెంచింది మా అమ్మ.

పనిమనిషి : వెర్రిగొడ్డు. వెర్రిగొడ్డు.

సెక్రటరీ : కంగారు పడకండి. వెరీగుడ్ అని. అంతే.

పనిమనిషి : సెగ్రటీ, రొంగమ్మగోరికి రైట్లెక్కువ ఒచ్చినట్లుండయ్‌గద?

రంగమ్మ : ఔను మెయిడ్‌గారూ. థేంక్యూ. నన్ను మీ యజమానురాలిగా ఎప్పుడు...

పనిమనిషి : ఆడర్ అంపిస్తము. అన్నీ సిస్సమాటిక్కు.

సెక్రటరీ : సిస్టమేటిక్.

పనిమనిషి : కాకపోతే సిన్న...

రంగమ్మ : (భయపడ్తూ) చిన్నకాదు. పెద్దదే చెప్పండి. కానీ 'నో' అని మాత్రం అనకండి.

పనిమనిషి : ఏం నేదు. నాకప్పుడప్పుడు లైటుగ సుస్తిజేస్తది. తవరు ఫీలవ్వకండ లీవు పడెయ్యాల. నెత్తినొప్పొస్త ఎడ్డులీవు...

సెక్రటరీ : హెడ్ లీవ్

పనిమనిషి : కాళ్లు నెప్పొస్త లెగ్గులీవు.

సెక్రటరీ : లెగ్‌లీవ్

పనిమనిషి : జరవొస్తే పీవర్‌లీవు. మనసునొస్తే ఓవర్‌లీవు.

ఆయ్యన్నీ తవరియ్యాల.

రంగమ్మ : (విస్తుపోతూ) ఇలాంటివి నేనెప్పుడూ వినలేదే!

పనిమనిషి : తవ రిననంత మాత్తరాన వుండేయి లేకండా పోతయ్యా? అన్నట్టు కరెంటు పోతే పవరు లీవు ఇయ్యాల. ఎందుకంటే మిక్సీసి ఆడదు. నేను దంచలేను. గరయిండర్ తిర్గదు. నేను రుబ్బలేదు. వాసింగ్ మిసీను నడ్వదు. నేను బట్టలుత్కలేను. గందుకే పవరు లీవు.

(రంగమ్మ నిలువుగుడ్లేసుకుని 'సరే' అన్నట్టు తల ఊపుతుంది)

పనిమనిషి : అన్నట్లు రంగమ్మగోరూ, లాట్లు పాయింటు. పైగా ఇంపాటెంటూ...

సెక్రటరీ : ఇంపార్టెంట్ అని.

పనిమనిషి : నాకు మూడ్ నాలుగో ఒస్తే...

సెక్రటరీ : మూడ్ వస్తే అని

పనిమనిషి : ఆ గదొస్తే పాకీజా టైల్లో అయ్యగోరితో జర సరసమాడ్త. జైమాలిని టైపులో కసింత కిసుక్కుమంట. మతలబేమీ లేదు. కాపోతే జర మాకూ ఎంటరుటైమింగ్‌మెంటు.

సెక్రటరీ : ఎంటర్‌టైన్‌మెంట్ అట.

పనిమనిషి : దగ్గది. గది గావాల గదండీ. తవరు సూరేకాంతం లెవెల్లో కస్సుబుస్సులాడకండా అన్నపూర్ణమ్మ టైపులో అడిజస్టయిపోవాల. ఒక్కే?

(తల తిరిగినదానిలా తల అదేపనిగా ఆడిస్తూ బొమ్మలా గుమ్మంవైపు అడుగులు వేస్తూ వెళ్తుంది రంగమ్మ)

పనిమనిషి : డామిట్టు. ఒక్కరికీ కాలిపికేసన్ లేదు. సెగట్రీ కంటిడేట్లందర్నీ తోలెయ్. (ఒక్క క్షణం ఆగి) ఇంటరూ కాన్సిల్.

సెక్రటరీ : క్యాన్సిల్.. క్యాన్సిల్.

● ● ●

